ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 17-10.2025 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఈరోజు న్యూఢిల్లీలో జరిగే ఆది కర్మయోగి అభియాన్ జాతీయ సదస్సుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరవుతారు.
2. భారత్-ఈజిప్ట్ ద్వైపాక్షిక సంబంధాలు వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి ఎదిగినప్పటి నుండి రెండు దేశాల మధ్య సహకారం మరింత పెరిగిందని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ అన్నారు.
3. దేశవ్యాప్తంగా కృషి విజ్ఞాన కేంద్రాలను మెరుగుపరిచే వ్యూహాలపై చర్చించడానికి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు.
4. భారత క్రికెటర్లు అభిషేక్ శర్మ, స్మృతి మంధాన సెప్టెంబర్ నెలకు ఐసిసి ప్లేయర్స్ ఆఫ్ ది మంత్ గా ఎంపికయ్యారు.

---------------------

**PREZ - ADI KARMAYOGI**

ఈరోజు న్యూఢిల్లీలో జరిగే ఆది కర్మయోగి అభియాన్ జాతీయ సదస్సుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరవుతారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించిన వికసిత్ భారత్ దార్శనికత కింద గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ సదస్సును నిర్వహిస్తోంది. పీఎం జన్ మన్ ధర్తి అబా అభియాన్‌లతో కలిసి ఈ సదస్సు జరుగుతోంది. కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువల్ ఓరం, గిరిజన వ్యవహారాల సహాయ మంత్రులు, కేంద్ర, రాష్ట్ర కార్యదర్శులు, జిల్లా న్యాయాధికారులు, మాస్టర్ ట్రైనర్లు, దేశవ్యాప్తంగా ఉన్న ఆది సహయోగి ప్రతినిధులు కూడా

ఈ కార్యక్రమానికి హాజరవుతారు. ఈ సదస్సు "గిరిజన గ్రామ విజన్ 2030 ఆలోచనల నుండి అమలు వరకు" అనే అంశంపై దృష్టి సారిస్తుంది.

**NSD**

------------------------

**JAISHANKAR EGYPT FM**

భారత్-ఈజిప్ట్ ల మధ్య 2023లో ద్వైపాక్షిక సంబంధాలు వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి ఎదిగినప్పటి నుండి వివిధ రంగాలలో ఇరు దేశాల మధ్య సహకారం మరింత పెరిగిందని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ అన్నారు. నిన్న న్యూఢిల్లీలో ఈజిప్ట్ విదేశాంగ మంత్రి డాక్టర్ బదర్ అబ్దేలట్టితో జరిగిన మొదటి భారత్-ఈజిప్ట్ వ్యూహాత్మక సమావేశంలో మాట్లాడుతూ జైశంకర్... ఈ చర్చలు రెండు దేశాల నాయకుల దార్శనికతలు పరిశీలించి, దిశానిర్దేశం చేయడానికి అవకాశాన్ని కల్పిస్తాయని అన్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత ఈజిప్ట్ చూపిన సంఘీభావాన్ని ఆయన ప్రశంసించారు. గాజా శాంతి ప్రణాళికను అమలు చేయడంలో ఈజిప్ట్ నాయకత్వాన్ని కూడా జైశంకర్ ప్రశంసించారు.

**NSD**

------------------------

**SHAH – NAXAL**

దేశంలో ఇటీవలి కాలంలో 258 మంది మావోయిస్టులు హింసను విడనాడి జనజీవన స్రవంతి లోకి వచ్చారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో నిన్న 170 మంది నక్సలైట్లు లొంగిపోయారని మంత్రి సోషల్ మీడియా పోస్ట్ లో పేర్కొన్నారు. మహారాష్ట్రలో 61 మంది మావోయిస్టులు ప్రధాన జీవన స్రవంతిలోకి తిరిగి వచ్చారని కూడా షా తెలిపారు. గత సంవత్సరం, ఛత్తీస్‌గఢ్‌లో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత, రెండు వేలకు పైగా నక్సలైట్లు లొంగిపోయారని, దాదాపు 1800 మంది అరెస్టు అయ్యారని, రాష్ట్రంలో నాలుగు వందల యాభై మందికి పైగా హతులయ్యారని ఆయన అన్నారు. నక్సలిజం నిర్మూలన అయిందని, వచ్చే ఏడాది మార్చి 31 నాటికి నక్సలిజాన్ని తుడిచిపెట్టాలనే ప్రభుత్వ సంకల్పానికి ఈ

సంఖ్యలు అద్దం పడుతున్నాయని ఆయన అన్నారు. ఇంకా నక్సలిజం మార్గంలోనే ఉన్నవారు తమ ఆయుధాలను విడిచిపెట్టి ప్రధాన స్రవంతిలో చేరాలని హోంమంత్రి అమిత్ షా విజ్ఞప్తి చేశారు.

**NSD**

------------------------

**KARNATAKA: NIRMALA SITARAMAN**

వ్యవసాయం ద్వారా రైతులకు ఆదాయం మెరుగుపరచటానికి అన్ని విధాలా సహాయం చేస్తామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ హామీ ఇచ్చారు. కర్ణాటకలోని రాయచూర్ జిల్లా జవల్గేరా గ్రామంలో రైతు శిక్షణ, సాధారణ సౌకర్యాల కేంద్రాన్ని ప్రారంభించిన తర్వాత మంత్రి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ వివిధ పథకాల ద్వారా రైతులకు ఆర్థిక సహాయంతో పాటు భూసార కార్డులు, ఎరువులు అందించామని ఆర్థిక మంత్రి అన్నారు. కేంద్రం వివిధ ఆహార ధాన్యాలు, పప్పు ధాన్యాల కనీస మద్దతు ధరను పెంచిందని నిర్మలా సీతారామన్ అన్నారు.

**NSD**

------------------------

**AGRI - KVK**

దేశవ్యాప్తంగా కృషి విజ్ఞాన కేంద్రాలను మరింత ప్రభావవంతంగా, సాధికారతతో తీర్చిదిద్దడానికి వ్యూహాలపై చర్చించడానికి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. న్యూఢిల్లీలో జరిగిన ఈ సమావేశంలో దేశంలో ప్రస్తుతం 731 కృషి విజ్ఞాన కేంద్రాలు ఉన్నాయని, చిన్న రైతుల ప్రయోజనం కోసం వాటిని మరింత విస్తరించి, బలోపేతం చేయడం చాలా అవసరమని శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. సమగ్ర వ్యవసాయాన్ని ప్రోత్సహించడం ద్వారా ఆదర్శవంతమైన చర్యలను అభివృద్ధి చేయాలని చౌహాన్ KVKలను ఆదేశించారు.

**NSD**

------------------------

**UNTCC- INDIAN ARMY**

భారత సైన్యం నిర్వహించిన మూడు రోజుల ఐక్యరాజ్యసమితి దళాల సహకార దేశాల సమావేశం 2025 - ఉన్నత స్థాయి చర్చలు ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక కార్యకలాపాలను బలోపేతం చేయాలనే సమిష్టి సంకల్పాన్ని పునరుద్ఘాటించడంతో ముగిసింది. సమావేశం చివరి రోజున, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కాల్-ఆన్ సందర్భంగా UN దళాల సహకార దేశాల అధిపతులు, ప్రతినిధులతో సంభాషించారు. స్థిరమైన శాంతి, శ్రేయస్సు కోసం సంకల్పించిన అన్ని దేశాలను, భారత శాంతి పరిరక్షకుల సానుకూల సహకారాన్ని రాష్ట్రపతి ప్రశంసించారు.

**NSD**

-------------------------

**RANDHIR JAISWAL**

ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ మధ్య పరిస్థితిని మన దేశం నిశితంగా పరిశీలిస్తోందని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. నిన్న న్యూఢిల్లీలో మీడియాతో ఆ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ... ఉగ్రవాద సంస్థలకు పాకిస్తాన్ ఆశ్రయం ఇస్తోందని, ఉగ్రవాద కార్యకలాపాలకు ఆర్థిక సహాయం అందిస్తోందని అన్నారు.

**S/B RANADHEER JAISWAL**

**NSD**

-------------------------

**NADDA- SUNAK**

కేంద్ర మంత్రి, బిజెపి అధ్యక్షుడు జగత్ ప్రకాష్ నడ్డా నిన్న న్యూఢిల్లీలో బ్రిటన్ మాజీ ప్రధానమంత్రి రిషి సునక్‌ను కలిశారు. భారత్-బ్రిటన్ సంబంధాలను మరింతగా పెంచుకోవడం, అట్టడుగు స్థాయిలో ఆరోగ్య సంరక్షణను బలోపేతం చేయడానికి, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడానికి భారత్ చేస్తున్న ప్రయత్నాల గురించి చర్చించినట్లు నడ్డా చెప్పారు.

**NSD**

-------------------------

**CRICKET-ICC RANKING**

భారత క్రికెటర్లు అభిషేక్ శర్మ, స్మృతి మంధాన సెప్టెంబర్ నెలకు ఐసిసి ప్లేయర్స్ ఆఫ్ ది మంత్ గా ఎంపికయ్యారు. పురుషుల విభాగంలో, అభిషేక్ 7 ఆసియా కప్ మ్యాచ్‌ల్లో 44.85 సగటు, 200 స్ట్రైక్ రేట్‌తో 314 పరుగులు చేశారు. ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్, కెరీర్‌లో అత్యధికంగా 931 T20I రేటింగ్ పాయింట్లను సంపాదించారు. మహిళల క్రికెట్‌లో స్మృతి ఆస్ట్రేలియాతో జరిగిన నాలుగు వన్డేల్లో 308 పరుగులు చేసింది. ప్రస్తుతం జరుగుతున్న వన్డే ప్రపంచ కప్ లో 135.68 స్ట్రైక్ రేట్‌తో సగటున 77 పరుగులు చేశారు.

**NSD**

-------------------------

**CHOUHAN - FARMER COMPLAINTS**

రైతుల ఫిర్యాదుల పరిష్కారంపై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నిన్న న్యూఢిల్లీలో ఒక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు, ప్రధానమంత్రి-పంట బీమా పథకం, ప్రధానమంత్రి కిసాన్ పోర్టల్‌కు సంబంధించిన ఫిర్యాదులపై చర్చలు జరిగాయని వ్యవసాయ రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఫిర్యాదుల పరిష్కారానికి ఖచ్చితమైన సమయాన్ని నిర్ణయించాలని, ఫిర్యాదులు ఎక్కువ కాలం పెండింగ్‌లో ఉండకుండా చూసుకోవాలని చౌహాన్ చెప్పారు. రైతు పూర్తిగా సంతృప్తి చెందే వరకు ఫిర్యాదుపై చర్యను ముగించరాదని కూడా ఆయన అన్నారు.

**NSD**

-------------------------

**QUIZ:**

`వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ క్విజ్ 2026 చివరి తేదీని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ- ఈనెల 31 వరకు పొడిగించింది. మై భారత్ పోర్టల్

ద్వారా ఇప్పటికే 20 లక్షలకు పైగా యువత ఈ క్విజ్లో పాల్గొన్నారని కేంద్ర మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

------------------------

**SHUKLA MP-I 17.10.2025**

**PREZ - ADI KARMAYOGI**

President Droupadi Murmu will attend the National Conclave on the Adi Karmayogi Abhiyan in New Delhi today. The Ministry of Tribal Affairs is organising the conclave under the vision of Viksit Bharat, as enunciated by Prime Minister Narendra Modi. The conclave is being held in conjunction with PMJANMAN and Dharti Aba Abhiyan.

Union Minister for Tribal Affairs Jual Oram, Ministers of State for Tribal Affairs, Union and State Secretaries, District Magistrates, Master Trainers, and Adi Sahyogi representatives from across the nation will also attend the event. The conclave will focus on Tribal Village Vision 2030 From Ideas to Implementation. A key highlight of the event will be conceptualizing Tribal Village Vision 2030, aimed at finalizing policy inputs, implementation frameworks, and project execution strategies emerging from nationwide consultations with tribal communities based on over 50 thousand Village Action Plans.

During the conclave, five thematic groups will deliberate on priority sectors including education and skill development, health and nutrition, livelihood and entrepreneurship, infrastructure and governance and institutional strengthening.

**CB/Pallavi/0500**

**SHUKLA MP-I**
**17.10.2025**

**AGRI - KVK**

Union Minister for Agriculture and Farmers' Welfare Shivraj Singh Chouhan held a high-level meeting to deliberate on strategies for making Krishi Vigyan Kendras (KVKs) across the country more effective and

empowered. During the meeting held in New Delhi, Mr Chouhan highlighted that there are currently 731 KVKs in the country and while expanding their network, it is essential to strengthen them for the benefit of small farmers. He emphasised that KVKs serve as the primary medium to reach farmers, playing a crucial role in technology dissemination, training, and delivering agricultural innovations. Mr Chouhan further directed KVKs to develop model initiatives, promoting integrated farming and natural agriculture.

The Union Minister instructed officials of Indian Council of Agricultural Research to ensure that KVKs are provided with adequate financial, human resource, and technical support to streamline their functioning and enhance their efficiency.

**CB/Anand/0425**

**SHUKLA MP-I**
**17.10.2025**
**CHOUHAN - FARMER COMPLAINTS**

Union Minister for Agriculture and Farmers Welfare Shivraj Singh Chouhan held a meeting in New Delhi yesterday regarding the resolution of farmers' complaints. The Ministry of Agriculture and Farmers Welfare said that during the meeting, discussions were held on complaints related to fertilisers, seeds, pesticides, PM-Crop Insurance Scheme, and PM Kisan Portal. Mr Chouhan stressed that definite timelines must be set for complaint resolution, ensuring that complaints are not left pending for long periods. He also said that action on a complaint should not be closed until the farmer is completely satisfied. The Minister further instructed officials to identify states where complaints are high and action is slow.

**CB/SHIVANG/SAMARTH/ANAND/0410**

**TRIPTI EP-II 16-10-2025**

**CRICKET-ICC RANKING**

Indian cricketers Abhishek Sharma and Smriti Mandhana have been named ICC Players of the Month for September.

In Men's category, Abhishek scored 314 runs in seven Asia Cup matches at a 44.85 average and the strike rate of 200, earning Player of the Tournament and a career-high 931 T20I rating points.

In Women's cricket, Smriti scored 308 runs in four ODIs against Australia, including India's fastest century off 50 balls, averaging 77 with a 135.68 strike rate during the ongoing ODI World Cup campaign.

**JPG/IANS/1956**

**TRIPTI EP-I 16-10-2025**

**NADDA- SUNAK**

Union Minister and BJP President Jagat Prakash Nadda today met former Prime Minister of United Kingdom
Rishi Sunak in New Delhi under the 'Know BJP' initiative. In a social media post, Mr Nadda said, they discussed deepening India-UK relations and India's efforts to leverage technology to strengthen healthcare at the grassroots. Mr Nadda said, during the meeting, he also shared insights into the BJP's strong organizational framework, its deep connect with people at every level, and its commitment to inclusive, development-oriented governance. Mr Nadda also conveyed his warm Diwali greetings to Mr. Sunak and his family.

<><> Anand 2020

**SHUKLA MP-I**
**17.10.2025**

**MEA AFGHAN PAK**

External Affairs Ministry has said that India is closely monitoring the situation between Afghanistan and Pakistan. Briefing media in New Delhi, Ministry spokesperson Randhir Jaiswal said it is clear that Pakistan hosts terrorist organizations and sponsors terrorist activities. He said, it is an old practice of Pakistan to blame its neighbors for its own internal failures. The spokesperson said Pakistan is infuriated with Afghanistan exercising sovereignty over its own territories and India remains fully committed to the sovereignty, territorial integrity, and independence of Afghanistan.

On upgrade of Indian Mission in Kabul, Mr Jaiswal said India's Technical Mission has been operational in Kabul since June 2022. He informed that its transition to an Embassy will happen in the next few days.

Replying to a query on latest sanctions announced by the UK on Nayara, Mr Jaiswal stressed that UK does not subscribe to any unilateral sanctions. He said India considers the provision of energy security a responsibility of paramount importance to meet the basic needs of its citizens. He further stated that Indian companies source energy supplies from around the world while taking overall market conditions into account. He stressed that there should be no double standards, especially when it comes to energy trade.

**TRIPTI EP-I 16-10-2025**

**UNTCC- INDIAN ARMY**

The three day United Nations Troops Contributing Countries (UNTCC) Conclave 2025, hosted by the Indian Army concluded today with high-level deliberations and a reaffirmation of the collective resolve to strengthen United Nations peacekeeping operations. On the last day of the conclave, President Droupadi Murmu interacted with the Chiefs and Representatives of UN Troop Contributing Nations during a Call-On at Rashtrapati Bhavan. The President appreciated all the participating countries in their resolve towards sustainable peace and prosperity highlighting the positive contribution of Indian Peace-keepers.

Earlier, addressing the conclave, External Affairs Minister Dr. S. Jaishankar underscored the need to recalibrate global peacekeeping efforts in line with evolving realities. He called for decisions on peacekeeping mandates to be taken in close consultation with all stakeholders, including troop-contributing and host nations. Dr Jaishankar emphasised, while UN peacekeeping remains a cornerstone of global stability, it must adapt to emerging challenges through realistic mandates, better technology and enhanced safety for peacekeepers.

**TRIPTI EP I**
**16.10.25**

**JAISHANKAR EGYPT FM**

External Affairs Minister Dr S Jaishankar today said India-Egypt cooperation in various domains has intensified since the elevation of bilateral relationship to a level of a strategic partnership in 2023. In his opening remarks at the first India-Egypt Strategic Dialogue with Egypt's Foreign Minister Dr Badr Abdelatty in New Delhi this evening, Dr Jaishankar said the deliberations today provides an opportunity to take stock and set direction to realise the visions of the leaders of the two nations. He appreciated the solidarity displayed by Egypt in the aftermath of the Pahalgam terrorist attack. He also appreciated the contribution of Egypt and its leadership in realising the Gaza peace plan.

**(S/B JAISHANKAR**
**https://x.com/ANI/status/1978825514597888223 )**

**Suparna/2044**